




GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

ఆదివారం 10 నవంబర్, 2024

పేజీలు 4


# చివరి గింజ వరకూ కొంటాం



- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**టీ మీడియా, నవంబర్ 9,ఖమ్మం**

:రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం మంత్రి కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,లి వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో మనందరికీ తెలుసని అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు.మంత్రి ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 6107076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే

# పత్తిని విక్రయించాలి

**జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్.లి**

**టీ మీడియా, నవంబర్ 9,సుజాతనగర్:**

సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి ని విక్రయించాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ అన్నారు. శనివారం సుజాతనగర్ మండలంలోని డేగలమడుగు గ్రామంలో ఉన్న గిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిల్వ ఉన్నపత్తిలో తేమసేతాన్ని స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతులు వద్ద పత్తి కొనుగోలు జరగాలని అన్నారు. సీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా తేమస్సేతం 8 నుండి 12 మధ్యలో ఉండే విధంగాఉంటాను మార్కెట్కు తీసుకొచ్చేలా రైతులకు సూచించాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. మిల్లులోనికి పత్తి ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రలతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటిపి విధానం తదితర అన్ని విషయాల్లో వంటి అవకతవకలకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎన్ని రోజుల్లో ఖాతాల్లో డబ్బు జమ అవుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సప్ చాట్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను రెండు పని దినాల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఎం ఎస్ పి ప్రకారం క్వింటాకు 7521 రూపాయలు రైతులకు చెల్లించాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా, సీసీఐ కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలనిఆయన సూచించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్ళ విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో సీసీఐ అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి త్రినాథ్ బాబు,జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అపోహలు తొలగిస్తూ అవగాహన కల్పించాలి

2లో...



# సర్వేతో సామాజిక న్యాయం సాధ్యం

- ఎమ్మెల్యేమందుల సామేలు

**టీ మీడియా, నవంబర్ 9,తుంగతుర్తి:**

సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు,సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు.నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు. 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నలను ఎన్యూమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా, మతాలవారీగా, కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సామాజిక, స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకుని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్ రెడ్డి దాయం ఝాన్సీ రెడ్డి,కొండ రాజు పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్ అంగన్వాడీ టీచర్లు మాధవి,మంగమ్మ,ఉమ,కళమ్మ,భాగ్యమ్మ కారోబార్ అనిల్,స్థానిక ఉపాధ్యాయుడు పాలబిందెల మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**టీ మీడియా, నవంబర్ 9, దమ్మపేట** : దమ్మపేట మండలం తొట్టిపంపు గ్రామంలో స్థానికులతో కలిసిఎమ్మెల్యే జారే ఆదినారాయణ మార్నింగ్ వాక్ నిర్వహించి స్థానికంగా ఉన్న సమస్యలు పరిశీలించి త్వరలోనే నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తానని, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన పూనెం పాలమ్మ, మెచ్చు భద్రమ్మ చిత్రపటాలకు నమస్కరించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు, అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సున్నం రాములమ్మ , ఊకే విజయ్ కుమార్తెను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఏమైనా వైద్యం అవసరమైతే తనను సంప్రదించాలని ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ కి వెన్నుదన్నుగా భాగం కుటుంబం

**-భ్రమరాంబ నికి ఎమ్మెల్యే కూనంనేని నివాళ్లు**

**టీ మీడియా, నవంబర్ 9,కారేపల్లి:**
కారేపల్లి మండలం చీమలపాడులోని భాగం వారి కుటుంబం సీపీఐ కి వెన్నుదన్నుగా నిలుస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ న్యాయవాధి భాగం మాధవరావు తల్లి భాగం భ్రమరాంబ సంస్మరణ కార్యక్రమం చీమలపాడులో శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన కూనంనేని సాంబశివరావు మృతురాలు భ్రమరాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో సీపీఐకి భాగం వారి కుటుంబం కొండంత అండగా ఉంటూ పార్టీ అభివఅద్ధికి పాటు పడుతుందన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదురించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవటంతో భాగం వారి కుటుంబం చేసిన కృషి ఎంతో ఉందన్నారు.మృతురాలి భర్త భాగం రంగయ్య, కుమారులు భాగం వెంకటనారాయణ, భాగం మాధవరావు, కూతురు చ్కెతన్య లను ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, వేల్పుల ధన్ రాజ్, పాటి అనంతరామయ్య,కరుణాకర్,భాగం వెంకన్న,సత్యానారాయణ, తదితరులు ఉన్నారు



## సర్వేను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**టీ మీడియా, నవంబర్ 9,కారేపల్లి:**
సమగ్ర కుటుంబ సర్వే ను ఎన్యుమరేటర్లు సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు, ఎంపీడీవో జీ.సురేందర్‌ను అన్నారు. శనివారం కారేపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను వారు పరిశీలించారు. సర్వే తీరును వారు ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వేకు ప్రజల నుండి అందుతున్న సహకారంపై ఆరా తీశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేలో ప్రధాన, అనుబంధ ప్రశ్నలు కలుపుకొని 75ను పూరించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌వో పాల్గొన్నారు.

# సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

**టీ మీడియా, నవంబర్ 9,ఖమ్మం:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని, సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలని ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై



అధికారులకు ఎన్యుమరేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**టీ మీడియా, అక్టోబర్ 9,సత్తుపల్లి :**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్ లో నూతనంగా నిర్మించిన "రాణి సెలబ్రేషన్స్ ఏసీ ఫంక్షన్ హాల్" ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ యజమాని తోట గణేష్ , సుజలా రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మంత్రి పొంగులేటిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారె ఆదినారాయణ , రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఉన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేలోఅపోహలు వద్దు

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధం లేదు..**



**టీ మీడియా, నవంబర్ 9,ము దిగొండ,:**
-బిమొదటిదశ సర్వేలోనే భాగంగా తొలి మూడు రోజులు పాటు ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ పూర్తి చేసాం. ఈ 21వరకు ఎన్యూమరేటర్లు ఈ సర్వేను కొనసాగించనున్నారు.ప్రతి ఇంటి నుండి ఎన్యూమరేటర్లు మీ వ్యక్తిగత, ఫ్యామిలీ వివరాలు సేకరిస్తారు సహకరించండి..



## వధువరులను అశీర్వదించిన ఇమ్మడి

**టీ మీడియా, నవంబర్ 9,కారేపల్లి :**
కారేపల్లిలో జరిగిన గోపగాని సంపత్%–%శిరీష వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు హాజరైనారు. శనివారం జరిగిన ఈ వేడుకలో నూతన వధువరులను ఇమ్మడి తిరుపతిరావు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లెల నాగేశ్వరరావు, తొగరు శ్రీను, తోడేటి రమేష్, తాళ్ళూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు రాక ఇబ్బందులు

**-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోడి అశోక్**

**టీ మీడియా, అక్టోబర్ 9,ములుగు బ్యూరో**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గత రెండు నెలల నుంచి పాఠశాలకు ఉపాధ్యాయులు రాక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంకటాపురం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోడి అశోకు తెలిపారు ఆయన మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని ముత్తారం ప్రభుత్వ పాఠశాలలో సుమారుగా రెండు నెలల నుంచి ముత్తారం ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులు రాక పేద మధ్యతరతి విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఉందన్నారు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చెరువులకు కుంటలకు దగ్గర ఉండటం వలన అమాయకమైన విద్యార్థులు ఎటుపడితే అటే తిరుగుతున్నారు. విద్యార్థులు ఎలా చదువుకోవాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన గాని దున్నపోతు మీద వర్షం పడ్డట్టే ప్రవర్తిస్తున్నారు గాని విద్యార్థుల సమస్యలు అయితే పరిష్కారం చేయడం లేదని .అదేవిధంగా మధ్యాహ్నం పాఠశాలలో భోజన సదుపాయం కూడా పెట్టడం లేదని ఆయన డిమాండ్ చేశారు వెంటనే అధికారులు విచారణ జరిపి ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు , వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ఆదివాసులకు కాంగ్రెస్ అన్యాయం

**-జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**

**టీ మీడియా, అక్టోబర్ 9,ములుగు బ్యూరో**



:ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కొమురం భీం కాలనీ గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశనికి తాటి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని మాట్లాడుతూ కులగనన పేరుతో మైదాన ప్రాంతాల నుండి వలస వచ్చిన గిరిజనేతరులకు హక్కు కల్పించే విధంగా ఉందని సాయి ఆరోపించారు. 5వషెడ్యూల్ ప్రాంత ఆదివాసులను ఆరు గ్యారెంటీల పేరుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని,ఏజెన్సీ ప్రాంతంలో 1/70,పిసా,చట్టాలకు విరుద్ధంగా వలస గిరిజనేతరులకు ఎలా హక్కు కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతంలోకి 1970 తర్వాత వలస వచ్చిన గిరిజనేతరులకు కులగణన వర్తించదని ఆయన అన్నారు. గిరిజనేతరులు ఏజెన్సీలోకి వచ్చి చట్టాన్ని ఉల్లంఘిస్తుంటే అధికారులు కూడా దిక్కు చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని? ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు స్థానిక నిరుపేద ఆదివాసీలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పార్టీ కార్యకర్తలకు కెటాయించారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు ఏజెన్సీ చట్టంమైన పిసా గ్రామసభ తీర్మానంతో ఆదివాసులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాటి భీమయ్య, తాటి మనోజ్ ,సంతోష్, మడకం భీమయ్య, తాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు సీపీఐ(ఎం) మండల మహాసభ

**-సిద్ధమైన కారేపల్లి**

**-స్వాగతిస్తున్న ఎర్ర తోరణాలు**

**టీ మీడియా, నవంబర్ 9,కారేపల్లి:** సీపీఐ(ఎం) సింగరేణి మండల 9వ మహాసభకు కారేపల్లి ముస్తాబైంది. ఆదివారం జరగనున్న మహాసభలు మండల కేంద్రంలోని జరుగుతుండటంతో కార్యకర్తలు నాయకులు కారేపల్లిలో ఎర్రతోరణాలు, ఎర్రజెండాలతో అలంకరణ చేశారు. డివైడర్ల



వెంట ఎర్రతోరణాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. మహాసభలను దమ్మాలపాటి వెంకటేశ్వర్లు నగర్‌లో భూక్య జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు దానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. ఈ మహాసభలలో నిర్మాణాత్మక చర్చలు ఉంటాయన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వాటితో ప్రజలు పడుతున్న బాధలను చర్చించి ప్రజాపోరాటాల రూపకల్పన జరుగుతుందన్నారు. పాలకులు మారుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వానికి ఏడాది గడువు ముగుస్తుందని, ఇక ప్రజల సమస్యలపై పోరాటాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ విధానాలు సమాజంలో అంతరాలను పెంచుతుందన్నారు. పాలకుల తీరుపై మహాసభలో ముఖ్యఅతిథులు దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, తలారి దేవప్రకాశ్, దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాల్, వల్లభినేని మురళి, రణదీర్, అన్నారపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, తేజావత్ చందర్ తదితరులు పాల్గొన్నారు.



## టాటా ఏస్. ఈవీ 1000 ఎలెక్ట్రికల్ వాహనం అమ్మకం

**టీ మీడియా, నవంబర్ 9, చుంచుపల్లి (భద్రాద్రి కొత్తగూడెం):**
మండలంలో హౌసింగ్ బోర్డు కాలనీ నందు గల ప్రముఖ టాటా మోటార్స్ యొక్క డీలర్ జాస్పర్ ఇండస్ట్రీస్ షోరూమ్ నందు టేకులపల్లి మండలానికి చెందిన అనుబత్తుల రామకోటేశ్వరరావు .మొట్టమొదటి టాటా ఏస్ ఈవీ 1000 ఎలెక్ట్రికల్ వాహనం కొనుగోలు చేశారు. ఈ వాహనం ప్రత్యేకతలు టాటా మోటార్స్ వారు చాలా గొప్పగా డిజైన్ చేసినారు, అలాగే మంచి మన్నిక గల .బ్యాటరీ మరియు, వాహనం యొక్క. వార%శీ%టి3సంవత్సరాలు/ ఒక లక్ష ఇరవై ఐదు వేల కిలోమీటర్ల వరకు ఇచ్చారు, ఈ వాహనం వ్యాపారస్తులు కు ఈ కామర్స్, కూలడ్రింక్స్, వాటర్, పాలు, పండ్లు గుడ్లు హోల్ సేల్ , రిటైల్. వ్యాపారస్తులు కు లాభదాయకంగా ఉంటుంది . అలాగే టాటా ఏస్ డీజిల్, పెట్రోలు సి ఎన్ జీ వాహనాల పై కేవలం 25 పైసలు. ఇంట్ర వాహనాల పై కేవలం 33 పైసల వడ్డి రేట్లు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది వీటి తో పాటు భారత దేశపు రెండవ దీపావళి సంబరాలు ఆఫర్లు క్రింద కచ్చితమైన బహుమతులు అనగా మోటార్ సైకిళ్లు 10 గ్రాముల బంగారు నాణ్యాలు, 32 అంగుళాల టివిలు, ఇవ్వడం జరుగుతుంది ఇంకా ఇతర. వివరాలకై కసంప్రదించి%శీ%డీ, మహమ్మద్ జాహీద్ కొత్తగూడెం జాస్పర్ షోరూమ్ బ్రాంచ్ 9640490490.

# క్విజ్ లో రాణించిన కోదాడ విద్యార్థులు..

**టీ మీడియా, నవంబర్ 9,కోదాడ:**
భారత నౌకాదళ థింక్యూ క్విజ్ లో కోదాడ పట్టణానికి చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు ఏడవ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత నౌకాదళం ప్రతిష్టాత్మకంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు థింక్యూ క్విజ్ 2024 తుది పోటీలను నవంబర్ 7, 8వ తేదిలలో కేరళ రాష్ట్రంలోని ఎళిమలలో గల భారత నావికా శిక్షణా కేంద్రం లో నిర్వహించారు. సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో (3) దశల్లో ఈ పోటీలు నిర్వహించగా దేశవ్యాప్తంగా 17,000 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన (16) పాఠశాలల జట్ల విద్యార్థులతో పాటు ఒక ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులను ఆహ్వానించారు. వీరందరికి విమాన ప్రయాణంతో పాటు వసతి, భోజనం ఇత్యాది సకల సౌకర్యాలు కల్పించి ముఖ్య అతిథులుగా చూసుకున్నారు.
ఈ పోటీలకు తెలంగాణ నుంచి కోదాడ తేజ విద్యాలయ పాఠశాల, హైదరాబాద్ నుంచి జాన్సన్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు. తేజ విద్యాలయ విద్యార్థులు నోముల సృజన్ గుప్త (9వ తరగతి ), కొండ్రు నవీన్ కుమార్ (10వ తరగతి), క్విజ్ శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు ఉస్తేల ధనుష్ రెడ్డి, సృజన్ తండ్రి డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ నోముల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. నవంబర్ 5వ, 6వ తేదిలలో వీక్షిత్ భారత్ పేరిట నౌకాదళంలోకి సంబంధించిన అనేక విషయాలను (16) పాఠశాల విద్యార్థులకు చూపించి వివరించారు. భారత నౌకాదళం శక్తి సామర్థ్యాలు, సౌకర్యాలు, శిక్షణ నైపుణ్యాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నవంబరు 7, 8వ తేదిలలో నిర్వహించిన తుది పోటీల్లో జైపూర్ కు చెందిన "జయశ్రీ పెరివాల్ పాఠశాల " విజేతగా నిలిచింది. ద్వితియ స్థానం చెన్నై కు చెందిన "భవాన్స్ రాజాజీ విద్యాశ్రమ్"




సాధించింది. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి (7వ ) స్థానంలో నిలిచారు.భారత నౌకాదళం అధిపతి దినేష్ త్రిపాఠి , శశి త్రిపాఠి దంపతుల చేతుల మీదుగా తేజ విద్యాలయ విద్యార్థులు సృజన్ , నవీన్ , అధ్యాపకుడు ధనుష్ ప్రశంసా పత్రం, జ్ఞాపిక ఆపిల్ లాప్టాప్ లను బహుమతిగా అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి డైరెక్టర్ సోమిరెడ్డి అభినందించారు.



## కంపెనీలకు 46 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**టీ మీడియా, నవంబర్ 9,ఖమ్మం:**
ఉద్యోగం ఆత్మవిశ్వాసంతో పాటు ధైర్యాన్ని ఇస్తుందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో మంగళవారం నిర్వహించిన అకాడమర్ మరియు టీచ్‌రీక్ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం కేవలం గౌరవం కోసం కాదని, బాధ్యతను గుర్తుచేయడం అని వారు విద్యార్థులకు సూచించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని వారికి దిశానిర్ధేశ్యం చేసారు.బెంగుళూరు కేంద్రంగా నడిచే ఎడ్యుటెక్ సంస్థ అయిన అకాడమర్ మరియు టీచ్ నూక్ కంపెనీలలో బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ ఉద్యోగానికి కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాలలో 46 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. అకాడమర్ మరియు టీచ్నూక్ కంపెనీలకు అర్హత సాధించిన విద్యార్థులకు 3 నెలలు శిక్షణను ఇప్పిస్తారని ఈ సమయంలో వారికి నెలకు 20,000/- రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం వార్షిక ఆధాయంగా 4 లక్షల నుండి 6 లక్షల వరకు అందుతుందని వారు తెలియచేసారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో టీచ్ నూక్ హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్ల దివ్య, ఫెబీ మరియు అకాడమర్ హెచ్.ఆర్. ఎగ్జిక్యూటీవ్ల శశికుమార్, సాయి ప్రదీప్ లతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాస రావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డాఎం జె. 'రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.







## కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

**టీ మీడియా, నవంబర్ 9,పాల్వంచ :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో ఈరోజు పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వనమా నగర్,హమాలి కాలనీలలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా అక్కడ ఉన్న ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది.మొత్తం 250 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు,02 ఆటోలను స్వాదీనం చేసుకోవడమైనది. అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో పోలీస్ జాగిలం చేత సోదాలు జరిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ సీఐ వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఏరియాలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు.తమ తమ ఏరియాల్లో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సైలు సుమన్,జీవన్ కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్,ములకలపల్లి ఎస్సై రాజశేఖర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థికి సీఐ ఆర్థిక సాయం..

**టీ మీడియా, నవంబర్ 9,తుంగతుర్తి:**
ఎంబిబిఎస్ కు అర్హత సాధించిన మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమిని శనివారం తుంగతుర్తి సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీను నాయక్ అభినందించారు.



తమ వంతు సహకారంగా వైద్య చదువుల ఖర్చులకోసం సర్కిల్ నుండి రూ.22 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ దృఢనిశ్చయంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఎంబీబీఎస్ సీటు సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని విద్యార్థులు,యువకులు,గౌతమిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది సతీష్,అశోక్,నరేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల హెచ్‌పీ గ్యాస్

Hp గ్యాస్ వినియోగదారులకు మీకు వెంటనే గ్యాస్ కావాలా మరియు 12 గంటల లోపే గ్యాస్ కావాలా. మీరు బుకింగ్ చేసిన లేటు అవుతుందా ఇప్పుడు అటువంటి ఇబ్బందులు ఏమి లేకుండా మీకు వెంటనే గ్యాస్ డెలివరీ కొరకు suvidha club memer ship లో జాయిన్ అవ్వండి దీని కొరకు 354/- లు చెల్లించవలెను. ఈ క్లబ్ లో జాయిన్ అయినవారికి 12 గంటల లోపే గ్యాస్ సరఫరా చేయబడుతుంది..
మీ యొక్క గ్యాస్ స్టవ్ ఏ ప్రాబ్లెమ్ వచ్చిన సరే ఫ్రీ గా సర్వీస్ చేయబడును...

మా వద్ద దొరికే సురక్ష పైప్, గ్యాస్ లైటర్, ట్రాలీ, ల మీద 10% డిస్కౌంట్ లభించును...

జాయిన్ అవాలి అనుకొనే వారు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ని
9666771272, 08749 273499



గాంధీచౌక్‌లో సిలిండర్ల గోదాం

**-క్లబ్ లో మెంబర్ షిప్ ఉంటే వెంటనే సిలెండర్ డెలివరీ**

**-రు 354 లు సభ్యత్వం రుసుం**

**- రద్దీ ప్రదేశం లో నిండు సిలెండర్ ల గౌడాన్**

**టీ మీడియా, నవంబర్ 9,ప్రత్యేక ప్రతినిది :** నిత్యం రద్దీ గ ఉండే ఖమ్మం గాంధీ చోక్ ప్రాంతంలో హెచ్ పి గ్యాస్ కి చెందిన సూర్య ఎజెన్సీ వారు పై అంతస్థు లో ఆఫీస్,క్రింద నిండు గ్యాస్ సిలెండర్ ల అనది కార గౌడాన్ నిర్వహించడం జరుగుతుంది.నగరం లో విచ్చల విడిగా గ్యాస్ రి ఫిల్లింగ్ లకి, ప్రవైట్ హాస్టల్ లు,పెద్ద హెూటళ్ల కి,బ్లాక్ లో రు 150 లు తీసుకొని హెచ్ పి గ్యాస్ సిలెండర్ లు సరఫరా చేస్తున్నారు.తాజాగా మధిర లో సాయి వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ ఏజేన్సీ రు 354 లు చెల్లించి మా క్లబ్ లో జాయిన్ అయితే. 12 గంటల్లో సిలెండర్ అని భహిరంగ ప్రకటన చేసారు.క్లబ్ లో సభ్యత్వం లేని వారికీ వారం అయినా సిలెండర్ అదే స్థితి అక్కడ లేదు.అక్రమ వ్యవహారం తో హేపీ గ్యాస్ జనాలు కు జిల్లా వ్యాప్తంగ షాక్ ఇస్తోంది.
ప్రకటన ఇలా..
హెచ్ గ్యాస్
వినియోగదారులకు మీకు వెంటనే గ్యాస్ కావాలా మరియు 12 గంటల లోపే గ్యాస్ కావాలా. మీరు బుకింగ్ చేసిన లేటు అవుతుందా ఇప్పుడు అటువంటి ఇబ్బందులు ఏమి లేకుండా మీకు వెంటనే గ్యాస్ డెలివరీ కొరకు "సువిధ క్లబ్ మెమర్ షిప్,జాయిన్ అవ్వండి దీని కొరకు 354/– లు చెల్లించవలెను. ఈ క్లబ్ లో జాయిన్ అయినవారికి 12 గంటల లోపే గ్యాస్ సరఫరా చేయబడుతుంది..
మీ యొక్క గ్యాస్ స్టవ్ ఏ ప్రాబ్లెమ్ వచ్చిన సరే ఫ్రీ గా సర్వీస్ చేయబడును.
మా వద్ద దొరికే సురక్ష పైప్, గ్యాస్ లైటర్, ట్రాలీ, ల మీద 10% డిస్కౌంట్ ఖించును..జాయిన్ అవాలి అనుకొనే వారు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ని 9666771272, 08749 273499 సంప్రదించగలరు....
ఇట్లు
శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ
మధిర




## బాధలు మావి... వసూళ్లు వారివి

- చందా పేరుతో పదిలక్షల వసూళ్లు
- విలేకరుల సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు

**టీ మీడియా, నవంబర్ 9, ఖమ్మం**

కరెంట్ షాక్‌తో గాయాపాలైన కొడుకు ఫొటో పెట్టి డబ్బులు వసూలు చేసిన వారి చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని ఆ తల్లిదండ్రులు కోరుతున్నారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14 లో పెంతల శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నారు. ఈ క్రమంలో జూలై 4న డాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భారత్ (9)కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70 శాతం శరీరం కాలిపోయింది. పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బాగుచేయించుకున్నారు. కుడికాలుకు శస్త్ర చికిత్స చేశారు. అయితే ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్‌లు మా బాబు ఫొటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టులు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించారు. దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చారు. మిగతా డబ్బులు ఇవ్వం ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని అన్నారు. ఈ విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయారు. జిల్లా అధికారులు స్పందించి, విచారణ చేసి బాబు ఫొటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని కోరారు. బంగారం, నగదు, ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు, కొడుకు భరత్‌లు ఉన్నారు.



## చెన్నారంలో ఎంఎస్పి దిమ్మె కూల్చివేత

- అధికారులు దిమ్మెను కూల్చడం సమంజసం కాదు
- ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు

**వంగూరి ఆనందరావు మాదిగ**

**టీ మీడియా, నవంబర్ 9, నేలకొండపల్లి**

మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఎస్సీ కాలనీలో మహాజన సోషలిస్ట్ పార్టీ జెండా దిమ్మెను ప్రభుత్వ అధికారులు కూల్చడం సరియైన చర్య కాదని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ అన్నారు. ప్రభుత్వ అధికారులు దిమ్మెను కూల్చిన ప్రదేశాన్ని శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సందర్శించి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారం గ్రామంలో దశాబ్దాల తరబడి నిత్యం ప్రజలు ప్రయాణించే రోడ్లపై ఎన్నో పార్టీ దిమ్మెలు నిర్మితమై ఉన్నాయన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో కూడా మహాజన సోషలిస్ట్ పార్టీ దిమ్మెను ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జనసంచారానికి ఇబ్బంది లేకుండా ఖాళీ స్థలంలో తమ పార్టీ దిమ్మెను ఏర్పాటు చేసుకున్నామన్నారు. తరతరాలుగా గ్రామంలో అనేక పార్టీ జెండాల దిమ్మెలను నడి రోడ్లపై నిర్మించుకున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు తమ పార్టీ దిమ్మెను మాత్రమే గ్రామపంచాయతీ సిబ్బంది చేత డోజర్ తో తొలగించడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం తిరిగి దిమ్మెను ఏర్పాటు చేసుకునేందుకు ఎంతకైనా పోరాడుతామన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ళ వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టపింజర బాలస్వామి మాదిగ పాల్గొన్నారు.

## సిఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్

**టీ మీడియా, నవంబర్ 9, వనపర్తి బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి అయిన కె.చంద్రశేఖర్ రావుని వ్యక్తిగతంగా తీవ్రమైన అనరాని భాషలో విమర్శలు చేస్తు సమాజం తలదించుకొనే విదంగా మాట్లాడి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు. ఒక ముఖ్యమంత్రిగా ఉండి ఇలా మాట్లాడటం తగదు. శుక్రవారం రేవంత్ రెడ్డి జన్మదినం సంధర్భంగా యాదాద్రి దేవుని సన్నిదానంలో మాజీ ముఖ్యమంత్రిని కుక్క చావు చస్తావు అని మాట్లాడినారు.
మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. కట్టించిన యాదాద్రి గుడిలో జన్మదినం వేడుకలు చేసుకొని రేవంత్ రెడ్డి స్థాయి దిగజారి మాట్లాడినారు. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గాని, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా సమర్దిస్థారని మేము అనుకోవడంలేదు.
కావున తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 ఏళ్ళు తెలంగాణ అభివృద్ధి సాధించిన ప్రజా నాయకుడు కె.సి.ఆర్.ని వ్యక్తిగత విమర్శలు, దూషించి అవమానించిన రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.
రాజ్యాంగ పదవిలో ఉండి శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా అనుచిత వ్యాఖ్యలను చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డి.ఎస్.పి కి బి.ఆర్.ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.



కె.సి.ఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సి.ఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బి.ఆర్.ఎస్ యువత,విద్యార్థి నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,కురుమూర్తి యాదవ్,వేణు గోపాల్ సార్,బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, ఎర్ర.శ్రీను, డ్యానియాల్, ఎన్.సుబ్బు,పాషా, కరుణాకర్, దెవర్లా. నరసింహ,బాబు నాయక్, దిష్టి బొమ్మ దగ్ధం చేసిన వారిలో సురువంశపు.గిరి, హేమంత్ ముదిరాజ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల.రాము,స్టార్. రహీమ్,రామస్వామి,క్రాంతి,ఖాదర్షా తదితరులు ఉన్నారు.